ఆదివారం
15మార్చి 2026
సంపుటి: 02 సంచిక:355
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal
Registration No.: VZM/22/2020-2022
Period of Renewal

ఆ పార్టీ దేశ పౌరుల్లో

## భయం సృష్టిస్తోంది

కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఆగ్రహం



## ఇరాన్ ఖర్గ్ ద్వీపంపై అమెరికా దాడి



- హోర్ముజ్‌ను అడ్డుకుంటే సహించబోం
- ట్రూత్ సోషల్ వేదికగా వెల్లడించిన ట్రంప్
- ప్రతీకారం తీర్చుకుంటాం: ఇరాన్
- ఇరాన్ ఆర్థిక జీవనాడిగా ఖర్గ్‌ద్వీపం
- దీని ద్వారానే 90శాతం చమురు ఎగుమతులు
- ఏటా దాదాపు 950 మిలియన్ బ్యారెళ్ల విక్రయం

టెహ్రాన్, మార్చి 14: పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రమవుతోంది. ఇరాన్ చమురుకు వ్యూహాత్మక హబ్‌గా ఉన్న ఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా సెంట్రల్ కమాండ్ అత్యంత శక్తివంతమైన దాడులు జరిపినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా ప్రకటించారు. తన ఆదేశాలతో జరిగిన ఈ దాడిలో ఐలాండ్‌లోని సైనిక కేంద్రాలు తునాతునకలు అయినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన 'బ్లాక్ అండ్ వైట్' వీడియోను ఆయన విడుదల చేశారుఅయితే దీనిపై ఎలాంటి క్యాప్షన్ లేదు. మధ్యప్రాచ్యం చరిత్రలోనే


వివరాలు2లో..

ఇరాన్ సుప్రీం లీడర్‌ను

## పట్టిస్తే రూ. 93 కోట్లు

**మొజ్తాబా ఖమేనీ ఆచూకీ కోసం అమెరికా భారీ ఆఫర్**

**అలీఅస్గర్ హెజాజీ, అలీ లారిజానితో సహా పలువురిపైనా బహుమతి**



వాషింగ్టన్, మార్చి 14: ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ చెప్పిన వారికి భారీ ఆఫర్ ప్రకటించిది అమెరికా. మొజ్తాబాను పట్టిస్తే 10 మిలియన్ డాలర్లు(భారత కరెన్సీలో రూ.93 కోట్లు) బహుమతిగా ఇస్తామని చెప్పింది. ఈ విషయాన్ని అమెరికా విదేశాంగ శాఖ తన సోషల్ మీడియాలో ప్రక టించింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకరమైన యు ద్ధం చేస్తున్న విషయం తెలిసిందే.మొజ్తాబాతో పాటు అలీ అస్గర్ హెజాజీ, ఇరాన్ భద్రతాధికారి అలీ లారిజానితో సహా పలువురు ఆచూకీ తెలిపితే తగిన బహుమతి ఇస్తామని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. ఆచూకీ తెలిపిన వారికి బహుమతితో పాటు పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చింది. అమెరికా మూకమ్మడి దాడిలో ఇరాన్ సుప్రీం నేత ఆయ తుల్లా అలీ ఖమేనీ హతమైన సంగతి తెలిసిందే. ఆయన రాజకీయ వారసుడిగా ఖమే నీ ముజ్తాబా ఎన్నికయ్యారు. యుద్ధం

వివరాలు2లో..

## ఎల్పిజి ట్యాంకర్లకు గ్రీన్‌సిగ్నల్

**-- హర్మ్యూజ్ జలసంధిలో చిక్కుకుపోయిన రెండు నౌకలకు అనుమతి**

**-- భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకుంటాం : ఇరాన్**




టెహ్రాన్ : దేశవ్యాప్తంగా గ్యాస్ సంక్షోభం ముంచుకొస్తున్న సమయంలో ఇరాన్‌తో ఒప్పందం కుదిరింది. దీంతో హర్మ్యూజ్ జలసంధి మీదుగా ప్రయాణించేందుకు భారత్‌కు చెందిన రెండు ఎల్పిజి (వంట గ్యాస్) ట్యాంకర్లను ఇరాన్ అనుమతించింది. భారత పతాకం ఉన్న శివాలిక్, నందాదేవి అనే రెండు ఇంధన నౌకలు శనివారం హర్మ్యూజ్ జలసంధిని దాటాయి. జలసంధిలో భారత్ జెండాలున్న 28 నౌకలు చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. శివాలిక్ నౌకలో నలభై వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉంది. నందాదేవిలో కూడా భారీ పరిమాణంలో గ్యాస్ ఉన్నట్లు తెలస్తుందిభారత్ మా మిత్రదేశం : ఇరాన్ రాయవ్యూహాత్మక హోర్ముజ్ జలమార్గం ద్వారా భారత నౌకలు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకుంటామని మన దేశంలో ఇరాన్ రాయబారిగా పనిచేస్తున్న మహమ్మద్ ఫతాలీ చెప్పారు. భారత్, ఇరాన్‌లు మిత్రదేశాలని ఆయన తెలిపారు. భారత్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని కోరుకుంటున్నామని తెలిపారు. తమ షరతులకు అంగీకరిస్తేనే యుద్ధాన్ని ముగిస్తామని స్పష్టం చేశారు. 'యుద్ధాన్ని అమెరికా మొదలు పెట్టింది. కానీ దానిని ఆపలేదు' అని వ్యాఖ్యానించారు. ఓ పశ్చిమాసియా దేశంలోని అమెరికా స్థావరం నుంచే ఇరాన్ పాఠశాలపై దాడి జరిగిందని చెబుతూ పొరుగు దేశాలపై తాము జరుపుతున్న దాడులను సమర్థించారు. 'మా చిన్నారులను చంపుతుంటే మౌనంగా ఎలా చూస్తూ కూర్చోగలం?' అని ప్రశ్నించారఖర్గ్ ఇంధన ప్రదేశాలు సేఫ్ : ఇరాన్ఎఅమెరికా

వివరాలు2లో..

## మాది 'పీపుల్ ఫ్రెండ్లీ' ప్రభుత్వం

**గిరి-శిఖర గ్రామాలకు రోడ్లు-- పాడేరు ఏజెన్సీ పర్యటనలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



పాడేరు (అల్లూరి జిల్లా) : రానున్న కాలంలో గిరి శిఖర గ్రామాలన్నింటికీ రోడ్లు వేస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. గత ప్రభుత్వ నిధుల మళ్లింపే ఏజెన్సీ వెనుకబాటుకు కారణమని విమర్శించారు. శనివారం ఆయన పాడేరు మండలంలోని మారుమూల గ్రామాల్లో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నందిగరువు గ్రామంలో గిరిజనులతో మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి సర్కారు పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొన్నారు. గిరిజనుల కష్టాలు వినడానికి, సమస్యలు తీర్చడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకూ తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 40 గడపలు ఉన్న నందిగరువు గ్రామానికి దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి రోడ్డు వేయించామన్నారు. గిరిశిఖర గ్రామాల్లో గర్భిణులు పడుతున్న ఇబ్బందులు చూడలేక ఏజెన్సీలో డోలీ మోతలు కనిపించకూడదని సంకల్పించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి గ్రామానికీ రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. 'మీరు ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యే ఏనాడూ మీ ఊరు రాలేదు. మీ కష్టం వినలేదు' అని వైసిపి పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును ఉద్దేశించి అన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో నిధులు మళ్లించారు తప్పితే, అభివృద్ధి ఊసే లేదని విమర్శించారు. జలజీవన్ మిషన్ పథకంలో రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే గిరిజన గ్రామాల్లో 460 కిలోమీటర్ల మేర రోడ్లు వేశామని, గిరిశిఖర ప్రాంతాల్లో వేయాల్సిన రోడ్లు, ఇవ్వాల్సిన నీళ్లు, కట్టించాల్సిన పాఠశాల భవనాలు ఇంకా ఉన్నాయని, రాబోయే కాలంలో నిబద్ధతతో వాటన్నింటినీ పూర్తి చేస్తామని, గిరిజనుల కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్ గంగులయ్య, రాష్ట్ర పోలీస్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కల్యాణం శివశ్రీనివాసరావు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, కలెక్టర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.ఓనూరులో జనసేన ఆవిర్భావ దినోత్సవంజనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని అక్కడి గిరిజనులు ఆయనకు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. అనంతరం ఆయన అడవితల్లి బాట పథకంలో భాగంగా ఆ ప్రాంతంలో వేసిన బిటి రోడ్లను పరిశీలించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం పచ్చటి అడవి మధ్యలో, గిరిపుత్రుల మధ్య జరగడం ఆనందంగా ఉందన్నారు. నందిగరువులో మాటామంతి కార్యక్రమంలో స్థానికులు పవన్ కల్యాణ్ దృష్టికి పలు సమస్యలను తీసుకురాగా, ఆయన అధికారులతో మాట్లాడి అక్కడికక్కడ కొన్నింటిని పరిష్కరించారు.

## గ్యాస్ కొరత వేళ బ్లాక్ మార్కెటింగ్



**ఆరుగురు అరెస్ట్.. 24 మందిపై ఎఫ్ఐఆర్**

న్యూఢిల్లీ : హోర్ముజ్ జలసంధి మీదుగా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడటంతో దాని ప్రభావం మన దేశంపై కూడా పడింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెప్తున్నప్పటికీ దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత స్పష్టంగా కనబడుతోంది. ఇదే అదనుగా భావించి పలువురు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు సిలిండర్‌లను బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ఆహార, పౌరసరఫరాల శాఖ కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్

వివరాలు2లో..

## ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యంగా ట్రస్టు: భువనేశ్వరి

**హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో ట్రస్టు 29వ ఆవిర్భావ వేడుకలు**



హైదరాబాద్, : ఎన్టీఆర్ ఆశయాలను ముం దుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఎన్టీఆర్ స్మారక ట్రస్టు పనిచేస్తోందని మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు 29వ ఆవిర్భావ వేడుకల సందర్భంగా శనివారం, ఎన్టీఆర్ భవన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనేశ్వరి మాట్లాడుతూ, 'సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అన్నది ఎన్టీఆర్ నమ్మిన సిద్ధాంతం. దాతల నిరంతర సహకారంతో ట్రస్టు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించింది. క్లిష్ట సమయాల్లో సామాజిక కార్యక్రమాలను ఎన్టీఆర్ ట్రస్టు విజయవంతంగా కొనసాగించింది. ఈ పరంపరలో మాకు మద్దతుగా నిలిచిన సంస్థలకు, వ్యక్తులకు మా కృతజ్ఞతలు. ట్రస్టు సిబ్బంది అంకితభావం నాకు గర్వకారణం. వారే ట్రస్టుకు బలం. నేనెప్పుడూ నా టీంను మరచిపోలేను. ఒక లీడర్‌కు ఎన్నో ఆలోచనలు ఉంటాయి. కానీ వాటిని ముందుకు తీసుకువెళ్లేది జట్టు సభ్యులే. నాయకత్వం అంటే అధికారం కాదని, బాధ్యత అని ఎన్టీఆర్ గట్టిగా విశ్వసించేవారు. సమాజంలో చివరి వ్యక్తికీ అభివృద్ధి ఫలాలు చేరాలన్నదే ఆయన ఆకాంక్ష. 60 ఏళ్ల వయస్సులో ఎన్టీఆర్, ప్రజల కోసం ఎంతో శ్రమించారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆయన తన జీవితాన్ని పణంగా పెట్టారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ట్రస్టు తన సేవలు

వివరాలు2లో..

పదో తరగతి


## పరీక్షలకు సర్వం సిద్ధం

**రేపటి నుంచి ప్రారంభం**

**అరగంట ముందునుంచి కేంద్రాల్లోకి అనుమతి**

**జిల్లాలో 28,983 మంది**

**విద్యార్థులకు 133 కేంద్రాల ఏర్పాటు**




సంక్షేమ వసతి

## గృహాలను పూర్తి చేయండి

**మరమ్మతుల బిల్లులు ప్రతి 15 రోజులకు క్లియర్ చేస్తాం**

**ఉపాధి హామీ కింద మెడిసినల్ ప్లాంట్స్ పెంచండి**

**వారసత్వంగా ఉన్న ఆలయాలను అభివృద్ధి చేయండి**

**ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



హైదరాబాద్, : సంక్షేమ వసతి గృహాల కోసం నిర్మిస్తున్న భవనాల్లో 80 శాతం పూర్తయిన వాటిని యుద్ధ ప్రాతిపదికన మూడు నెలల్లో పూర్తిచేసి రానున్న విద్యా సంవత్సరంలో అందుబాటులోకి తీసుకురావాలని సంక్షేమశాఖ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క ఆదేశించారు. శనివారం

వివరాలు2లో..

## ఆ పార్టీ దేశ పౌరుల్లో
# భయం సృష్టిస్తోంది

దిస్పూర్, మార్చి 14: పశ్చిమాసియా దేశాల్లో కొనసాగుతున్న యుద్ధం వల్ల భారతీయుల్లో భ యాందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ యత్నిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శనివారం అస్సోంలోని సిల్చార్‌లో మోదీ పర్యటించా రు. బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్షపార్టీలపై ఆగ్రహించారు. యూఎస్ ఇరాన్ మధ్య నడస్తున్న యుద్ధం నేపథ్యంలో దేశ పౌరులపై ప్రభావం పడకుండా బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు ఇలాంటి కీలక సమయంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన కాంగ్రెస్ జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయంలో మరోసారి విఫలమైం దన్నారు. దేశంలో భయాందోళనలు రేకెత్తించేందుకు అన్ని మార్గాలను అన్వేషిస్తోందని ఆరోపించారు. ఇలా భయాలు పుట్టించి, తనను వేధించాలని చూస్తున్నారని కాంగ్రెస్‌పై మోదీ విమర్శలు చేశారు. అస్సోం ప్రజలు ఇక్కడి నుంచి కాంగ్రెస్‌ను ఎప్పుడో తరిమికొట్టారని అన్నారు. రానున్న ఎన్నికల్లోనూ ప్రతి రాష్ట్రం ఆ పార్టీకి గుణపాఠం చెప్పనుందన్నారు.

## ఇరాన్ సుప్రీం లీడర్‌ను
# పట్టిస్తే రూ. 93 కోట్లు

మొదటి పేజి తరువాయి

జరుగుతున్న నేపథ్యంలో మొజ్తాబా ఎక్కడున్నారో తెలియడం లేదు.ప్రస్తుతం ఇరాన్ కీలక నాయకుల స్థానం గుర్తించడంలో అమెరికాకు ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కీలక నేతలను గుర్తించి పట్టుకునే సామర్థ్యం లేకపో వడం వల్లే ప్రజల సహాయంతో సమాచారం సేకరించేందుకు బహుమతి ప్రకటించాల్సి వచ్చిందా అనే చర్చ జరుగుతోంది. యుద్ధం ప్రారంభమై రెండు వారాలు పూర్తవుతున్నప్పటికీ అమెరికా లక్ష్యాలు పూర్తి కాలేదని విశ్లేషకులు అంటున్నారు. అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ యుద్ధంలో నిర్ణాయక పురోగతి సాధించామని చెబుతున్నప్పటికీ స్పష్టమైన విజయం ఇంకా కనిపించడం లేదని పేర్కొంటున్నారు

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

విశాఖపట్నం, :పదో తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న పరీక్షలు ఏప్రిల్ ఒకటో తేదీ వరకూ జరగనున్నాయి. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. ఫిజికల్ సైన్స్, నేచురల్ సైన్స్ పరీక్షలు (25, 28 తేదీల్లో) మాత్రం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులను ఉదయం 9 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పది గంటల తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు.జిల్లాలో పదో తరగతి పరీక్షలకు 456 పాఠశాలల నుంచి 28,983 మంది హాజరవుతున్నారు. వీరిలో 15,292 మంది బాలురు, 13,691 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల నిర్వహణకు 133 కేంద్రాలను ఏర్పాటుచేశారు. ప్రతి కేంద్రంలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌ను పర్యవేక్షణ నిమిత్తం అధికారులు నియమించారు. పరీక్షల కోసం 1,634 మంది ఇన్విజిలేటర్లను నియమించగా, వారిలో 20 శాతం మంది ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు. సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించిన ఎనిమిది కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసినట్టు డీఈవో ప్రేమ్‌కుమార్ వెల్లడించారు. జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు 260 మంది ఉండగా, వారికి స్క్రైబ్స్‌ను ఏర్పాటు చేయించారు.ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యపదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని కల్పించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్లను చూపించడం ద్వారా ఈ సదుపాయాన్ని పొందవ చ్చుపరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లుజిల్లాలో పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు పూర్తిచేశాం. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేశాం. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు ఏర్పాటుచేయడంతోపాటు విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు చేపట్టాం. హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ఉంటుంది. వాటిని స్కాన్ చేయడం ద్వారా పరీక్షా కేంద్రాల లొకేషన్ తెలుసుకోవచ్చు. ముందురోజు తల్లిదండ్రులు వెళ్లి పరీక్షా కేంద్రాలను చూసుకోవడం వల్ల పరీక్షకు వెళ్లే రోజు ఇబ్బందులు పడకుండా ఉండవు.

## ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యంగా ట్రస్టు: భువనేశ్వరి

మొదటి పేజి తరువాయి

కొనసాగిస్తోంది. ఇది ట్రస్టు మాత్రమే కాదు... విలువలతో కూడిన వ్యవస్థ. మార్పు చాలా అవసరం. మన యువశక్తి మన బలం. సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత. వ్యాపారవేత్తగా కంటే, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే నాకు సంతోషంగా ఉంటుంది.' అని అన్నారు.

# గ్యాస్ కొరత వేళ బ్లాక్ మార్కెటింగ్

మొదటి పేజి తరువాయి

గోదాంలలో సోదాలు నిర్వహించింది. లక్నో సిటీలో మొత్తం 1,483 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి 24 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. అందులో నాలుగు ఎఫ్ఐఆర్‌లు గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లపై, మరో 20 ఎఫ్ఐఆర్‌లు ఇతర వ్యక్తులపై నమోదయ్యాయి. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని యూపీ ఆహార, పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

# చిన్న తిరుపతి.. సన్నూరు ఆలయం

చిన్న తిరుపతి..:కలియుగధీశుడు, పిలిస్తే పలికే దైవం, శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులను అనుగ్రహించడానికి వివిధ ప్రదేశాల్లో కొలువై ఉన్నాడ నడానికి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సన్నూరు గ్రామం వెంకటేశ్వర్ల పల్లెలో స్వయంవ్యక్త శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిదర్శనంగా నిలుస్తోంది. 700 ఏళ్ల క్రితం తన భక్తుడి కష్టాన్ని చూడలేక తనంతట తానుగా శ్రీ వెంకటేశ్వరుడు వెలిసిన క్షేత్రంగా, చిన్న తిరుపతిగా ఈ ఈ దేవాలయం పేరుగాంచింది. తిరుమల వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించే విధంగానే ఇక్కడ కూడా విశేష ఉత్సవాలు, సేవలు నిర్వహించ డం ఆనవాయితీగా వస్తోంది.ఆలయ చరిత్రసుమారు 700 సంవత్సరాల క్రితం నంగునూరి వంశానికి చెందిన ఓ భక్తుడు ప్రతి సంవ త్సరం తిరుమలకు పాదయాత్ర చేసి స్వామిని దర్శించుకునే వాడు. ఆ సంవత్సరం కూడా అదే విధంగా పాదాచారుడై ఈ మార్గం గుండా వెళుతుండగా ఆయాసంతో సొమ్మసిల్లి పడిపోయాడు. ఆ రాత్రి ఆ భక్తుడి కలలో స్వామి కనిపించి 'నీ భక్తికి మెచ్చాను. ఇక నుంచి నువ్వు కష్టపడుతూ ఏడుకొండలు ఎక్కి నా దగ్గరకు రావలసిన అవసరం లేదనేనే స్వయంగా ఇక్కడే వెలుస్తాను. నాకు ఆలయం నిర్మించి నన్ను సేవించుతూ తరించు' అని చెప్పాడు. ఇందుకు నిదర్శనంగా ప్రస్తుత ఆలయానికి వాయువ్య దిశలో ఒక పెద్ద బండ మూడు ముక్కలుగా పగిలి అందులో దక్షిణ ముఖంగా స్వామివారు ఆవిర్భవించారు. ఉద యం మేల్కొన్న భక్తుడు కలలో వచ్చిన విధంగానే అక్కడ చూడగా స్వామివారిని చూసి పూజలు నిర్వహించేవాడు. స్వామి స్వయం వ్యక్తంగా వెలసిన చోట ఆలయ నిర్మాణానికి పూనుకోగా బండరాతిని తొలగించడం, దేవాలయం నిర్మిస్తే ఇబ్బంది కలిగి నిష్ఫలం అవుతుందని బాధపడుతుండగా పండితుల సలహాతో 41 రోజులపాటు శ్రీనివాస దీక్ష నిష్టతో చేపట్టి ఏదైనా పరిష్కార మార్గం చూపుతారని చెప్పడంతో ఆ విధంగా స్వామివారిని సేవించాడు. ఆ భక్తుడు చేపట్టిన దీక్షకు మెచ్చిన



వెంకటేశ్వర స్వామి తూర్పుముఖంగా ఆవిర్భవించారు. దీనికి సంతోషించిన భక్తుడు వైష్ణవ సంప్రదాయంలో ముఖ్యులైన 'పన్నిద్దారాల్వారాదులు'గా అవతరించిన రూపాన్ని చూసి సంతోషపడి అక్కడ గర్భాల య నిర్మాణాన్ని చేపట్టారు. ఆలయానికి క్షేత్రపాలకుడిగా ఇక్కడ శివుడు నిలుస్తున్నారయాప్ డెవలప్‌మెంట్ సేవలుఆన్‌లైన్ జర్నలిజం కోర్సులుఈశాన్య దిశలో శివాలయం నిర్మించి పరమేశ్వరునికి పూజాదికాలు నిర్వహిస్తున్నారు. రాయపర్తి మండలానికి చెందిన ఆరుట్ల వంశస్తులైన శ్రీ వైష్ణవులను అర్చకులుగా ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించేవారు. అలా కొన్ని సంవత్సరాలు గడిచిపోగా కుందూరు వంశస్థులు, ఎర్రబెల్లి వంశస్థులు సంయుక్తంగా ఆలయానికి ముఖ మంటపం, అర్ధ మండపం, గోదా సన్నిధి, రామానుజ నమ్మాళ్వార్, మణవాళ్ మహాముని, ప్రత్యేక సన్నిధిలు, ధ్వజస్తంభం, యాగశాల, రామానుకూటం, కొట్టడి, వాహన శాల, సింహద్వారం, కళ్యాణమంటపం నిర్మించారు.స్వామివారికి ఆధ్యాయనోత్సవం, బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడం ప్రారంభించారు. దీని తో ఈ దేవాలయ ప్రాశస్త్యం ఈ ప్రాంతంలో నలు దిశల వ్యాప్తించి విశేషంగా భక్తుల రాక తో సన్నూరు వెంకటేశ్వర స్వామి దేవాలయం చిన్న తిరుపతిగా ఖ్యాతి గడించింది. కోరిన కోరికలు తీరితే కోడెలు కట్టే విశిష్ట సంప్రదాయం గల ఏకైక శ్రీ వైష్ణవ క్షేత్రంగా సన్నూరు దేవాలయం నిలుస్తోంది.ఆధ్యయనోత్సవాలు, బ్రహ్మోత్సవాలస్వామివారికి ఏటా మాఘ శుద్ధ దశమి నుంచి త్రయోదశి వరకు ఆధ్యాయనోత్సవాలు, మాఘశుద్ధ త్రయోదశి సాయంత్రం నుం చి మాఘశుద్ధ బహుళ పంచమి వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అనువంశిక అర్చకుడు ఆరుట్ల రంగాచార్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో స్వామివారు దేవేరులతో కలిసి చిన్న శేష వాహనం, పెద్దశేష వాహనం, పల్లకి, తిరుచ్చి, హనుమత్, గరుడ, గజ, అశ్వ, దేవరాజ కాళింగి, మర్దనాది వాహనంలపై గిరి ప్రదక్షణ చేస్తారు. మాగశుద్ధ పౌర్ణమి రోజు రాత్రి 7 గంటలకు స్వామివారికి తిరు కళ్యాణం నిర్వహిస్తారు.విశేష ఉత్సవాలుఉగాది రోజు పంచాంగ శ్రవణం, ప్రతినెల శ్రవణా నక్షత్రం నాడు శ్రీనివాస కళ్యాణం, శుద్ధ పాడ్యమి నాడు శ్రీవారికి అభిషేకం, బహుళ చతుర్దశి రోజున సుదర్శన శ్రీనివాస హోమం, ఏకాదశి రోజున శ్రీ విష్ణు సహస్రనామార్చన, శరన్నవరాత్రుల సందర్భంగా మహా లక్ష్మి అమ్మవారికి అష్టలక్ష్మి అలంకారాలతో రోజుకు ఒక దర్శనం నిర్వహిస్తారు. కార్తీక పౌర్ణ మి రోజున ఉదయం సత్యనారాయణ స్వామి వ్రతం, రాత్రి దీపోత్సవం, ధనుర్మాస ఉత్సవాలు 30 రోజులపాటు అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. భోగి రోజున గోదారంగనాథుల కల్యాణ వేడుకలు, ముక్కోటి ఏకాదశికి ఉత్తర ద్వార దర్శనం, గరుడ వాహనం, శ్రీవారి దర్శనం నిర్వహిస్తారు. అలాగే తిరునక్షత్ర ఉత్సవాలను కూడా బ్రహ్మండ నాయకుడికి కన్నుల పండుగ నిర్వహిస్తారు. వరంగల్, ఖమ్మం, తొర్రూరు ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంది. తొర్రూరు నుంచి ప్రైవేటు వాహనాల్లో సన్నూరు వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకోవచ్చు.

# ఇరాన్ ఖర్గ్ ద్వీపంపై అమెరికా దాడి

మొదటి పేజి తరువాయి

అత్యంత శక్తివంతమైన దాడులు జరిపామని, అయితే ఖర్గ్ ఐలాండ్‌లోని చమురు మౌలిక సదుపాయాల జోలికి వెళ్లలేదని ట్రంప్ చెప్పారు. వ్యాపార నౌకల రాకపోకలకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని ఇరాన్‌ను హెచ్చరించారు. జలసంధిలో నౌకల స్వేచ్ఛా ప్రయాణానికి అడ్డుతగిలితే ఖర్గ్ ద్వీపంలోని చమురు మౌలిక సదుపాయాలను టార్గెట్ చేసే అవకాశాలను పరిశీలిస్తామని చెప్పారుఇరాన్ ఎగుమతి చేసే చమురులో 90 శాతం ఖర్గ్ దీవి నుంచే సరఫరా అవుతుంది. ద్వీపంలోని క్షిపణి బంకర్లు, ఇతర సైనిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగింది. ఈ ఆపరేషన్‌లో 90కి పైగా ఇరాన్ మిలిటరీ లక్ష్యాలను ఛేదించినట్లు అమెరికా సైన్యం తెలిపింది. అయితే ద్వీపంలోని చమురు మౌలిక సదుపాయాలు చెక్కుచెదర లేదని తెలిసిందిఖర్గ్ ఐలాండ్‌పై అమెరికా సెంట్రల్ కమాండ్ జరిపిన దాడులకు ఇరాన్ తీవ్రస్థాయిలో స్పందించింది. ఇరాన్ ఇంధన సదుపాయాలపై దాడులు చేస్తే అమెరికాకు సహకారం అందిస్తున్న సంస్థలకు చెందిన చమురు, ఇంధన మౌలిక సదుపాయాలను బూడిద చేస్తామని ఇరాన్ మిలటరీ హెడ్‌క్వార్టర్స్ హెచ్చరించింది.సైనిక దాడులకు అత్యంత అనుకూలం ఖర్గ్‌అయితే, ఇరాన్ తీరం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్షద్వీప్ మొత్తం కంటే చిన్నదైన ఖర్గ్ ద్వీపం, సైనిక కమాండర్ దండయాత్రకు అత్యంత అనుకూలమైన ప్రదేశాల జాబితాలో అగ్రస్థానంలో ఉండే ప్రదేశం. ఈ ద్వీపం గురించి చాలా తక్కువగా తెలుసు. ఇది రహస్యంగా ఉండడమే కాదు.. ఐఆర్‌జీసీ కమాండోలతో కాపలాగా ఉంది. ఇరాన్‌లు దీనిని 'ఫర్బిడెన్ ఐలాండ్' అని పిలుస్తారు. ఇది కచ్చితంగా ఎంపిక చేసిన కొద్దిమందికి మాత్రమే తెలుసు. కానీ ఇది ఎందుకు అంత ముఖ్యమైనది? ఐదు మైళ్ల పొడవు ఉన్నప్పటికీ, ఖర్గ్ తప్పనిసరిగా ఇరాన్ చమురు ఎగుమతుల నియంత్రణ కేంద్రంగా ఉంది.ఖర్గ్ ద్వీపం ఎందుకు అత్యంత ముఖ్యమైనది?ఆసక్తికర విషయం ఏమిటంటే 1979 విప్లవం సమయంలో ఇరాన్ అమెరికా నుంచి ఖర్గ్‌ను స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం ఇది ఇరాన్ మొత్తం చమురు ఎగుమతుల్లో 90శాతం ప్రాసెస్ చేస్తుంది. ఏటా దాదాపు 950 మిలియన్ బ్యారెళ్లను నిర్వహిస్తుంది. ముఖ్యంగా, ఖర్గ్ లోతైన జలాలకు దగ్గరగా ఉంది. తద్వారా చమురు ట్యాంకర్లు సురక్షితం గా డాక్ చేయడానికి, ఎక్కువగా భారతదేశం, చైనా వంటి ఆసియా మార్కెట్లకు వెళ్లే ముడి చమురును లోడ్ చేయడానికి అనుకూలంగా ఉంటుంది.తెలంగాణ పర్యాటక ప్యాకేజీలుఖర్గ్ స్వాధీనానికి అమెరికా ఎలా యత్నించవచ్చు?భారీ సైనిక ఉనికిని పరిగణనలోకి తీసుకుంటే, ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే ఏ ప్రయత్నానికైనా జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా అనేక -దశల ఆపరేషన్ అవసరం. వాయు ఆధిపత్యాన్ని పొందడం, ఇరాన్ వైమానిక రక్షణలను అణచివేయడం ద్వారా భూదాడికి అవకాశం ఉంటుంది. తద్వారా విమానాలు దాడి దళాలను అందించడానికి వీలు కల్పిస్తాయి. ఇది శుక్రవారం అమెరికా నిర్వహించిన విధంగానే జరుగుతుంది.ఏదైనా ఆపరేషన్‌లో నేవీ సీల్స్, డెల్టా ఫోర్స్, ఆర్మీ రేంజర్స్ వంటి ప్రత్యేక దళాల విభాగాలతో కూడిన ఉమ్మడి నావికా, వైమానిక దాడి ఉంటుంది. డిస్ట్రాయర్లతో కూడిన యూఎస్ నేవీ ఫ్లోటిల్లా వైమానిక రక్షణ కవచాన్ని అందిస్తుంది. అయితే యుద్ధ నౌకలు దళాలను అందిస్తాయి. విడిగా యూఎస్ వైమానిక దళం ద్వీపానికి అదనపు దళాలను రవాణా చేస్తుందియాదృచ్ఛికంగా, యూఎస్ 2,500 మెరైన్లను, యూఎస్ఎస్ ట్రిపోలితో సహా మూడు ఉభయచర యుద్ధనౌకలను జపాన్ నుంచి మధ్యఆసియాకు తరలిస్తోంది. దీంతో భూదాడి సమీపిస్తున్నట్లు కన్పిస్తుంది. అలా జరిగితే, సైనిక చర్యలో ఎక్కువ భాగం ఎయిర్‌స్ట్రిప్ ఐఆర్‌జీసీ సౌకర్యాలు ఉన్న ఖర్గ్ ఉత్తర భాగంలో కేంద్రీకృతమై ఉంటుంది. చమురు టెర్మినల్స్ జెట్టీలను కలిగి ఉన్న దక్షిణ భాగంలో తక్కువ చర్య ఉండనుంది.ఖర్గ్‌ను స్వాధీనం చేసుకుంటే.. రాత్రికరాత్రే 90శాతం ఇరాన్ కొలాప్స్!ఇప్పటికే, ఇరాన్ నావికా దళాలు భారీగా నాశనమయ్యాయి. ఈ వారం ప్రారంభంల్లో ట్రంప్ దాదాపు 50 ఇరాన్ నావికాదళ నౌకలు ఇప్పటికే ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. అందువల్ల, ఖర్గ్‌పై దాడి జరిగితే, ఇరాన్ తక్కువ సమయంలో ప్రధాన భూభాగం నుంచి దళాలను తిరిగి సరఫరా చేయలేకపోతుంది. ఇరాన్ చేయగలిగేది ఏమిటంటే, తన గో-టు షాహెద్ డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులను ఉపయోగించి ప్రధాన భూభాగం నుంచి శత్రువు దళాలపై బాంబు దాడి చేయడానికి ప్రయత్నించడం.అందువల్ల, ఖర్గ్‌ను స్వాధీనం చేసుకుంటే, ఇరాన్ తన జీవనాధారమైన 90శాతం చమురును ఎగుమతి చేయగల సామర్థ్యం రాత్రికి రాత్రే కుప్పకూలిపోతుంది. ఆ ఆదాయం లేకుండా, ఇరాన్ తన అనేక సైనిక కార్యకలాపాలకు ఆర్థిక సహాయంలో తీవ్ర అవరోధాలను ఎదుర్కొంటుంది. కానీ ప్రపంచ ఇంధన మార్కెట్లపై దీర్ఘకాలిక ప్రభావం పడొచ్చు. ఖర్గ్‌ను లక్ష్యంగా చేసుకోవడంతో యుద్ధం కొత్త, మరింత ప్రమాదకరమైన దశకు చేరొచ్చు.'ఇది హోర్ముజ్ జలసంధిలో లేదా ప్రాంతీయ ఇంధన మౌలిక సదుపాయాలకు వ్యతిరేకంగా తీవ్రమైన ప్రతీకార చర్యకు దారితీయవచ్చు. ట్రంప్ నాశనం చేసినట్లు పేర్కొన్న 5,000 లక్ష్యాలలో ఖర్గ్ ద్వీపం ఎందుకు లేదని దీని అర్థం కావచ్చు. కానీ ట్రంప్ సహనం నశించిపోతోంది. భూదాడి చేయడానికి చాలా దూరం ఉండకపోవచ్చు.ఖర్గ్ స్వాధీనమైతే ఇరాన్‌కు చావుదెబ్బే?2024లో, ఇరాన్ చఅమ్మకాల ద్వారా దాదాపు 78 బిలియన్ల డాలర్ల(రూ. 7.2 లక్షల కోట్లు)ను సంపాదించింది. ఈ ఆదాయంలో ఎక్కువ భాగం ఖర్గ్ నుంచి అమ్మిన ముడి చమురు ద్వారా సంపాదించింది. ఈ డబ్బు ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు సమకూర్చడమే కాకుండా, దాని క్షిపణి, డ్రోన్ ఆయుధశాల అభివృద్ధితో సహా ఇరాన్ రక్షణ ప్రాజెక్టులకు కీలకంగా ఖర్చు చేస్తున్నారు. అందువల్ల, ఖర్గ్‌ను నియంత్రించడం ఇరాన్ పాలనకు ఆర్థికంగా, సైనికంగా మరణశిక్ష లాగా అవుతుంది.ట్రంప్ ఇరాన్ యుద్ధంలో గణనీయమైన ఆధిక్యాన్ని పొందే అవకాశం ఉంది. ఖర్గ్ ద్వీపం, ఇరాన్ చమురు నాడీ కేంద్రంగా ఉన్నప్పటికీ, దాని దూరం కారణంగా దాని దుర్బలత్వం కూడా ఉంది. ఈ ద్వీపం ప్రధాన భూభాగం నుంచి 28 కి.మీ దూరంలో ఉంది. ఇది భారతదేశం, శ్రీలంక మధ్య దూరం కంటే కొంచెం తక్కువ. అందువల్ల, యూఎస్ దళాలు అకస్మాత్తుగా భూదాడికి దిగితే, తక్కువ సమయంలో ఖర్గ్‌కు దళాలను తరలించడం సాధ్యం కాదు.నాలుగు దశలను దాటితేనే అమెరికా చేతికి ఖర్గ్!రక్షణ నిపుణుల అంచనాల ప్రకారం.. ఖర్గ్ దీవిని స్వాధీనం చేసుకోవడం సాధారణ సైనిక చర్య కాదు. అమెరికా నావికాదళం, వైమానిక దళం, ప్రత్యేక దళాలు కలిసి ఈ ఆపరేషన్‌ను నిర్వహించే అవకాశం ఉందని చెబుతున్నారు. దాడి నాలుగు దశల్లో ఉండొచ్చు. మొదటి దశలో ద్వీపంలోని ఇరాన్ రాడార్లు, వైమానిక రక్షణ వ్యవస్థలు, యాంటీ-షిప్ క్షిపణి బ్యాటరీలపై దాడులు జరిగే అవకాశం ఉంది. వీటిని నిలిపివేయడం వల్ల ద్వీపానికి చేరుకునే విమానాలు, నౌకలకు ప్రమాదం తగ్గుతుందియూఎస్ దళాలు లోపలికి వెళ్లడానికి మార్గం సుగమం అవుతుంది. బాంబు దాడి ద్వారా ఇది ఇప్పటికే సాధించినట్లు కనిపిస్తోంది. ఇక రెండో దశలో యూఎస్ ప్రత్యేక దళాలు ద్వీపం లోపల దిగుతాయి. తర్వాత వారి ప్రాథమిక లక్ష్యం ద్వీపంలో కీలకమైన ఎయిర్, ఎయిర్ స్ట్రిప్‌ను స్వాధీనం చేసుకోవడం. ఈ ఎయిర్ స్ట్రిప్‌ను ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఆధీనంలో ఉండడం వల్ల అక్కడ తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే అవకాశలు ఉన్నాయిమూడో దశలో ఎయిర్ స్ట్రిప్ స్వాధీనం అయిన తర్వాత సీ-130 సూపర్ హెర్క్యులస్ విమానం, చినూక్ హెలికాప్టర్ల ద్వారా ఇక్కడికి దళాలను తీసుకురావచ్చు. అదే సమయంలో, సమీపంలోని యూఎస్ యుద్ధనౌకలు వాయు-రక్షణ కవర్‌ను అందించగలవు.ఈ దళాలు చమురు మౌలిక సదుపాయాలు, ద్వీపంలోని కీలక జెట్టీల స్వాధీనానికి త్వరగా కదలడానికి వీలుంటుంది. ఇక నాలుగోదశ(చివరి దశ)లో ప్రధాన జెట్టీల వద్ద ల్యాండింగ్ ప్లాట్ఫామ్ డాక్స్ (ఎల్‌పీడీలు) వంటి ఉభయచర నౌకల నుంచి ఫాలో-ఆన్ దళాలను మోహరించవచ్చు. ఇరాన్ యూఏవీల నుంచి రక్షించడానికి యాంటీ డ్రోన్ వ్యవస్థలను మోహరించవచ్చు.

# సంక్షేమ వసతి గృహాలను పూర్తి చేయండి

మొదటి పేజి తరువాయి

సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఆయా సంక్షేమ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలను సమీక్షించా రు.తదుపరి వైద్య, ఆరోగ్య, దేవాదాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. వసతి గృహాల మరమ్మతుల బిల్లులు ప్రతి 15 రోజులకు ఒకసారి క్రమం తప్పకుండా ఆర్థిక శాఖకు వచ్చేలా ఒక సీనియర్ అధికారిని నియమించి బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. ఈ వేసవిలో వసతి గృ హాల మరమ్మతులు పూర్తిచేయాలని అధికారుల నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించ బోమని తెలిపారు.సంక్షేమ వసతి గృహాల అద్దెలు, ఎలక్ట్రికల్ బిల్లులు, కాస్మొటిక్ చార్జీ లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలు ప్రతినెలా చెల్లిస్తామని సంక్షేమ శాఖ అధికారులు సకాలంలో ఆర్థిక శాఖకు బిల్లులు పంపాలని సూచించారు. గత ప్రభుత్వ కాలంలో ఈ బిల్లులు ఏడు నెలలకు ఒకసారి చెల్లించేవారని గుర్తుచేశారు. వసతి గృహాలకు సరఫరా చేస్తున్న మెటీరియల్ క్వాలిటీ చెక్ కోసం ఒక నిర్దిష్ట యంత్రాంగాన్ని ఏర్పా టు చేసుకొని నిరంతరం సమీక్షించాలని సూచించారు.డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంచామని, సంక్షేమ వసతి గృహాల బిల్లులను మొదటి ప్రాధాన్యతగా గుర్తించి చెల్లిస్తున్నామని, ఈ నేపథ్యంలో అధికారులు నిత్యం వసతి గృహాలను సందర్శించి బోధన, భోజనంలో నాణ్యత, సదుపాయాలను పరిశీలించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.ప్రపంచం మొత్తం ఆయుర్వేదం వైపు చూస్తున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా మెడిసినల్ ప్లాంట్లు పెంచేందుకు ఆయుష్ శాఖ ఏర్పాట్లు చేసుకోవాలని అందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయా లని వైద్య, ఆరోగ్యశాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం సూచించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో పెద్ద సంఖ్య లో మెడిసినల్ ప్లాంట్లు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారుపర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తే స్థానిక ప్రజలు అడవిని కాపాడుకుంటారని అటవీశాఖ అధికారులకు డిప్యూటీ సూచించారు. పర్యాటకరంగం విస్తరిస్తే స్థానిక ప్రజలకు ఉపాధితోపాటు ఆదా యం సమకూరుతుందని తెలిపారు. కాలుష్య కారకాలు వాటిని నియంత్రించకపోతే వచ్చే ప్రమాదాలు అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు.తరతరాలుగా వారసత్వంగా వస్తున్న దేవాలయాల అభివృద్ధిపై దృష్టి సారించాలని దేవాదాయ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం సూచించారు. సమావేశాల్లో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఉన్నతాధికారులు సభ్యసాచి గోష్, కృష్ణ ఆదిత్య, క్రిస్టి నా, సువర్ణ, హనుమంతరావు పాల్గొన్నారు.

# ఎల్పిజి ట్యాంకర్లకు గ్రీన్‌సిగ్నల్

మొదటి పేజి తరువాయి

దాడుల తర్వాత ఖర్గ్‌లో ముడి చమురు ఎగుమతి-దిగుమతి కార్యకలాపాలు, దీవిలో ఉన్న కంపెనీల కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతున్నాయని ఇరాన్‌లోని బుషెహర్ రాష్ట్ర డిప్యూటీ గవర్నర్ ఎహ్సాన్ జహానియాన్ తెలిపారు. రోజువారీ కార్యకలాపాలన్నీ సజావుగానే సాగుతున్నాయని, అమెరికా దాడులలో ఎవరూ మరణించలేదని ఆయన చెప్పారుఇరాన్‌లో మ్యూజియంలు , చారిత్రక ప్రదేశాలు ధ్వంసయుద్ధం 15వ రోజుకు చేరుకోవడంతో, ఇరాన్‌లో 56 మ్యూజియంలు, అనేక చారిత్రక ప్రదేశాలు దెబ్బతిన్నాయని ఇరాన్ సాంస్కృతిక వారసత్వ, పర్యాటక మంత్రిత్వ శాఖ తెలిపింది. టెహ్రాన్‌లోని యునెస్కో గుర్తింపు పొందిన గోలెస్తాన్ ప్యాలెస్ కూడా దెబ్బతిందని ఇరాన్ అధికారులు తెలిపారు.

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక



# పల్లవించిన పదనిసలు--పరవళ్లు తొక్కిన పదనర్తనలు-కన్నుల పండుగగా సాంస్కృతి కోత్సవం

( ప్రజాస్వామ్యం) విజయనగరం:

ఉగాది సంబరాలు పేరిట విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతి కోత్సవం లో పదనిసలు పల్లవించాయి. పదనర్తనలు పరవళ్లు తొక్కాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు కనువిందు చేసాయి. కళాకారుల గీతాలు వీనులవిందుగావించాయి. మొత్తంగా సాంస్కృతి కోత్సవం పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించింది. సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిన్న శ్రీను సోల్జర్స్ సంస్థ అధ్యక్షురాలు సిరమ్మ జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నవ చైతన్యానికీ విశ్వసౌందర్యానికీ ప్రతీక ఉగాది. కొత్త ఆశల చిగుళ్లను ఆవిష్కరించే వసంతం ఉగాది. తెలుగువారి తొలి పండుగ ఉగాది. వసుధ మీదకు వసంతం వస్తోందని త్వరలో రానున్న ఉగాది విజయనగరం






ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. సముద్రాల గురుప్రసాద్ మాట్లాడుతూ కాలం మార్పుల ప్రవాహమని, సుఖ దుఃఖాలూ, శుభాశుభాల నిరంతర పరంపర అని అన్నారు. వచ్చే మార్పులు ఎప్పటికప్పుడు నిత్య నూతనాలు, నవనవోన్మేషాలు అని సర్వమూ ఈశ్వర ప్రసాదమూ, భగవద్విలాసమూఅని భావించి నారాయణుని ఆస్వాదించే ఆత్మస్థైర్యాన్ని ఆ జగదీశ్వరుడు అందరికీ ప్రసాదించాలని అభిలషించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని నృత్య రంగంలో వరలక్ష్మీత్యాగరాజ కళాశాలకు చెందిన గాయత్రి, అమృతవర్షిణి డాన్స్ స్కూల్‌కు చెందిన తెలికిచెర్ల సౌమ్య, లయ లాస్య డాన్స్ స్కూల్‌కు చెందిన బెల్లాన రాజు, విశ్వకర్మ డాన్స్ అకాడమీకి చెందిన ప్రవీణ్‌కుమార్ ఆచార్య, కుమారి హర్షితలకు, సేవారంగం నుండి ముళ్లపూడి సుభద్రాదేవి, డివి సత్యనారాయణ, డిమ్స్ రాజు, తాడేపల్లి నాగేశ్వరరావులకు, పాత్రికేయ రంగం నుం కె జె శర్మ, మజ్జి శివకుమార్‌లకు, వెంట్రిలాక్విజమ్ నుండి




శ్రీనివాస పండిట్, ఫోటోగ్రఫీ రంగం నుండి బుర్రా శ్రీనివాస రావులకు , కళారంగం నుండి గంటాలక్ష్మీలకు ఉగాది పురస్కారాలను సమాఖ్య అధ్యక్షులు గురుప్రసాద్ తో కలసి చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ప్రదానం చేసారు కార్యక్రమానికి ముందుగా చిన్నారులు ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు అందరినీ అలరించాయి. నృత్యం చేసిన చిన్నారులనువిజయనగరంకు గర్వకారణంగా నిలిచిన వరలక్ష్మి త్యాగరాజ నృత్యకళాశాల వ్యవస్థాపకురాలు లక్ష్మిరామదాసు ఆశీర్వదించారు.




## అమర్ పాఠశాలలో
# వార్షికోత్సవ వేడుకలు.




(ప్రజాస్వామ్యం) విజయనగరం

పట్టణంలో ధర్మపురి రోడ్డు వద్ద గల అమర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలను పాఠశాల డైరెక్టర్ వి ఇందుమతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఉదయం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి ప్రతి ఏటా వార్షికోత్సవ వేడుకలను విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల విద్యార్థులకు స్నేహభావం పెరుగుతుందన్నారు. విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యా బోధన అమర్ పాఠశాలలో అందిస్తున్నామన్నారు. ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి. రాంబాబు వైస్ ప్రిన్సిపాల్ ఏ. శారద తదితరులు పాల్గొన్నారు

# లోక్ అదాలత్‌లో 10,395 కేసులు పరిష్కారం



– విజయనగరం: (ప్రజాస్వామ్యం) జిల్లాలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ విజయవంతమైందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని విజయనగరం పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, శృంగవరపుకోట, చీపురుపల్లి, గజపతినగరం, కొత్తవలస, కురుపాం కోర్టుల్లో మొత్తంగా 10395 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాకోర్టులో నిర్వహించిన అదాలత్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాజయే రాజమార్గమని, కేసులను సామరస్య పూర్వకంగా, స్నేహ ఎ పరిష్కారమైన కేసుల్లో సివిల్ కేసులు 348, క్రిమినల్ కేసులు 10047, ప్రీ లిటిగేషన్ కేసులు 21 ఉన్నాయని తెలిపారు. విజయనగరం జిల్లా కోర్టులో 4283 కేసులు, పార్వతీపురంలో 927, బొబ్బిలి 1440, సాలూరు 1638, ఎస్.కోట 264, గజపతినగరం 1117, చీపురుపల్లి 531, కొత్తవలస 114, కురుపాంలో 81 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన రూ.68 లక్షల రూపాయలు మోటార్ ప్రమాద బీమా కేసులో పిటిషనర్ కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అందజేశారు. ఈ అదాలత్‌ల్లో న్యాయమూర్తులు ఎం.మీనాదేవి, బి.అప్పలస్వామి, ఎన్.పద్మావతి, కె.నాగమణి, ఎ.కృష్ణప్రసాద్, బార్ అసోసియేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# సీతంలో క్లాస్ రూమ్‌టు కార్పొరేట్

- టేకింగ్ యూ టు ది ఎంప్లాయిమెంట్ " అనే అంశంపై మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ముగిసిన కార్యశాల

విజయనగరం (ప్రజాస్వామ్యం)

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం కళాశాల లో మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో క్లాస్ రూమ్ టు కార్పొరేట్ – టేకింగ్ యూ టు ది ఎంప్లాయిమెంట్ అనే అంశంపై వారం రోజుల పాటు నిర్వహించిన కార్యశాల విజయవంతంగా ముగిసింది . కార్యశాల మార్చి 9 నుండి మార్చి 14 జరిగింది.కార్పొరేట్ ప్రపంచంలో అవసరమైన నైపుణ్యాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశం. తరగతి గదిలో నేర్చుకున్న విద్య మరియు కార్పొరేట్ రంగంలో అవసరమైన నైపుణ్యాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడం ద్వారా విద్యార్థులను ఉద్యోగాలకు సిద్ధం చేయడమే ఈ కార్యశాల ముఖ్య ఉద్దేశం ఈ కార్యశాల కు ,సంధ్యా మెరైన్ లిమిటెడ్, హెచ్ ఆర్ మేనేజర్ శ్రీ కె. వి. ఎస్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్పొరేట్ సంస్థల్లో అమలవుతున్న హెచ్‌ఆర్ విధానాల గురించి, ఇంటర్వ్యూ సిద్ధత, జీతభత్యాలు , వ్యక్తీకరణ నైపుణ్యాలు, ఉద్యోగ మర్యాదలు మరియు ఉద్యోగ అవకాశాలు వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారుఅలాగే సంస్థల్లో పేరోల్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో ప్రాక్టికల్ డెమో ద్వారా విద్యార్థులకు చూపించి, జీతాల ప్రాసెసింగ్ మరియు హెచ్‌ఆర్ డాక్యుమెంటేషన్‌కు సంబంధించిన విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలు పొందాలంటే ప్రొఫెషనల్ నైపుణ్యాలు, సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు కార్పొరేట్ విధానాలపై అవగాహన



అవసరమని ఆయన విద్యార్థులకు సూచించారుఈ సందర్భంగా సీతం డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ, ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులకు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను వాస్తవ కార్పొరేట్ వాతావరణంలో ఎలా ఉపయోగించాలో అర్థం చేసుకునే అవకాశం కల్పిస్తాయని అన్నారు. పరిశ్రమల మారుతున్న అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని సూచించారుసీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి రామమూర్తి మాట్లాడుతూ అకాడమిక్ జ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టీమ్ వర్క్, లీడర్‌షిప్ మరియు సమస్యల పరిష్కార సామర్థ్యం కూడా అభివృద్ధి చేసుకుంటేనే విద్యార్థులు కార్పొరేట్ ప్రపంచంలో విజయవంతం అవుతారని తెలిపారుమేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.వరూధిని మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం మరియు కెరీర్ మార్గదర్శకత్వం కల్పించేందుకు విభాగం తరచుగా వర్క్‌షాప్‌లు, సెమినార్లు మరియు గెస్ట్ లెక్చర్లు నిర్వహిస్తుందని తెలిపారు. ప్రస్తుత వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు కార్పొరేట్ సంస్థల అంచనాలు మరియు హెచ్‌ఆర్ విధానాలపై విలువైన అవగాహన పొందారని చెప్పారు ఈ కార్యశాలలో మేనేజ్మెంట్ స్టడీస్ విద్యార్థులు పాల్గొని కార్యశాలను విజయవంతంగా ముగించారు.

## ఘనంగా జనసేన పార్టీ
# 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




కూకట్ పల్లి ప్రజాస్వామ్యం మార్చి 14:

కెపిహెచ్‌బి కాలనీ 5 వ ఫేస్ రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయం లో శనివారం 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ తాళ్లూరి రాము, ప్రచార కమిటీ కార్యదర్శి ఆర్కే సాగర్,రాష్ట్ర నేతలు రాధారం రాజలింగం ,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జనసేన నాయకులు, వీర మహిళల సమక్షం లో పార్టీ జండా ఆవిష్కరించి స్వీట్స్ పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో 2014లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీ నీ ప్రారంభించామని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ జనసేన పార్టీ వైపు చూసే విధంగా పవన్ కళ్యాణ్ విధానాలు ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమం లో వివిధ జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మరియు సైబరాబాద్ కార్పొరేషన్ డివిజన్ జనసేన నాయకులు,వీర మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ
# పరిరక్షణ యాత్రను జయప్రదంచేయండి

నియోజకవర్గ ఇన్చార్జ్ - దుర్గాప్రసాద్



ప్రజాస్వామ్యం/ గజపతినగరం:

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 15వ తేదీన పారాది లో జరిగే ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర సమావేశానికి హాజరవుతున్నారని గజపతినగరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ దుర్గాప్రసాద్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు 15వ తేదీ ఉదయం 11 గంటలకు గజపతినగరం మీదుగా పారాది వెళుతున్నారని దుర్గాప్రసాద్ చెప్పారు . ఆదివారం వైయస్ షర్మిల ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా గజపతినగరంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడతారని దుర్గాప్రసాద్ తెలియజేశారు.కావున నియోజకవర్గంలోని నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల కి స్వాగతం పలికే కార్యక్రమంలో పాల్గొనాలని నియోజకవర్గ ఇన్చార్జ్ దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు .

# జిల్లాలో గ్యాస్ కొరత లేదు: జె సి యశ్వంత్ కుమార్ రెడ్డి




ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 14:

రాష్ట్రంలో గృహ వినియోగదారులకు గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత ఉందని సోషల్ మీడియోలో జరుగుతున్న ప్రచారం నమ్మొద్దని ప్రభుత్వం కోరింది. వినియోగదారుల అనవసర ఆందోళనల నేపథ్యంలో గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేయాలని, సంబంధిత తాసిల్దారులకు, సబ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశామని దానిపై జిల్లాలో ఉన్న అన్ని గ్యాస్

**తనిఖీల్లో వెల్లడి.. రూమర్లకు ఫుల్ స్టాప్**

ఏజెన్సీ తనిఖీ చేయడం జరిగిందని ఏ విధమైన కొరతలేదని జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించేవారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు.ప్రభుత్వ సూచనలతో పార్వతీపురం మన్యం జిల్లాలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి జిల్లా పరిధిలో పలు ఏజెన్సీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. గ్యాస్ దొరకదనే అపనమ్మకంతో ఎవరూ ఆందోళన చెందవద్దని జేసీ కోరారు. జిల్లా పరిధిలో రోజువారీగా మూడు నుంచి నాలుగు వేల కలెక్షన్లు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని ప్రభుత్వం వెల్లడించింది. ఎక్కడ కృత్రిమ కొరత రాకుండా చర్యలు తీసుకుంటోంది తెలిపారు.

# అప్పుల బాధ తో వ్యక్తి ఆత్మహత్య



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం అప్పుల బాధ తో మానసిక ఒత్తిడి కి గురైన వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. మృతుని భార్య సరగడ పార్వతి పోలీసులకు ఇచ్చిన పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి వలంద పేట గ్రామానికి చెందిన సరగడ లక్ష్మణ రెడ్డి (31) భార్య పార్వతి, ఇద్దరు పిల్లలతో కూలి పనులు చేసుకుని జీవిస్తున్నాడు. 2023 నుండి అప్పులు, ఆర్థిక ఇబ్బందులు కారణంగా మానసిక ఒత్తిడి కి గురయ్యాడు. అప్పుల వాళ్ళు తరచుగా ఇంటికి వచ్చి అప్పు తీర్చమని ఒత్తిడి తేవడం తో మరింత మానసిక ఒత్తిడికి గురై 14 వ తేదీ శనివారం ఉదయం సుమారు 8 గంటలకు తన ఇంట్లోని మేడమీద గదిలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. భార్య పార్వతి ఇచ్చిన పిర్యాదు మేరకు అనుమానస్పద మృతి గా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అవంతిలో ఘనంగా ముగిసిన " అవెన్సిస్ 2కె26" యువజనోత్సవాలు


తగరపువలస, ప్రజాస్వామ్యం

అవంతిలో రెండు రోజుల పాటు నిర్వహించిన "అవెన్సిస్ 2కె26" యువజనోత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషి బ్రతకడానికి శారీరక, మానసిక ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని, మనిషికి చదువు ఒక్కటే ముఖ్యం కాదు, చదువుతోపాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యకలాపాలు ద్వారా శరీరానికి మనస్సుకి ప్రశాంతత అవసరం అన్నారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎస్.విజయ భాస్కరరావు, వైస్ చైర్మన్, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మీద మన భారతదేశంలోనే యువకులు ఎక్కువగా వున్నారు. అతిగా మొబైల్ ఫోన్ కు దగ్గర కావొద్దు, మీ అవసరాలకు తగ్గట్టుగా వాడండి. సమాజంలో మీ పరిసర ప్రాంతాల్ని అభివృద్ధి చేసేలా, మీకు గుర్తింపు తెచ్చేలా మీ అలోచనలు ఉండాలని, ప్రస్తుతం సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, ఇండస్ట్రీ 5.0 లతో ఎక్కువగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. పద్మజ నిమ్మగడ్డ, రీజనల్ డైరెక్టర్ ఫర్ ఏపీ, మెడికవర్ హాస్పిటల్స్




మాట్లాడుతూ రకరకాల మందులు కూడా మార్కెట్లోకి వస్తున్నాయని, ఫార్మా రంగాలలో అత్యధిక ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. కృష్ణారావు, హెడ్ కోచ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ మాట్లాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు అవంతి శ్రీనివాసరావు, అతిథులు చేతులు మీదుగా బహుమతులును, ప్రశంసా పత్రములను అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.వి.ఎస్.ఎస్. నందీస్, వైస్ ప్రెసిడెంట్, డా. ప్రియాంక, జనరల్ సెక్రెటరీ, ఐ. శ్రావణ్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్ మరియు డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భీమిలి బీచ్‌లో కళావిహీనంగా బుద్ధుని విగ్రహం



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం

భీమిలి అంటేనే పర్యాటకంగా ఎంతో విశిష్టత ఉంది. బౌద్ధులు నడయాడిన నేలగా ప్రసిద్ధి, ఆ కారణంగా దాదిరెడ్డి శైలేంద్ర రెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో గౌతమ బుద్ధుని విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఇవి ప్రజలను, పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అయితే బీచ్ లో ఉన్న బుద్ధుని శిరస్సు విగ్రహం రంగులు నెరసి కళావిహీనంగా కనిపిస్తుంది. భీమిలి గ్రామదేవత నూకాలమ్మ ఉత్సవాలు సందర్భంగా లక్షలాది మంది భక్తులు భీమిలిని సందర్శించే సమయంలో బుద్ధుని విగ్రహం ఇలా దయనీయంగా ఉండడం బాధాకరం అని స్థానిక ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. భీమిలి జీవీఎంసీ అధికారులు ఇప్పటికైనా మేల్కొని నూకాలమ్మ ఉత్సవాల లోపు ఈ విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# మార్చి 19 నుండి మన్యం లీగ్-2026' జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

## జిల్లా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 14 : జియ్యమ్మవలస మండలం ఆర్.ఆర్.బి.పురం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల వేదికగా మార్చి 19 నుండి 21 వరకు అత్యంత ప్రతిష్టాత్మకమైన "మన్యం లీగ్-2026" జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. ఈ మన్యం లీగ్ టోర్నమెంట్ ద్వారా జిల్లాలోని క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన క్రీడాకారులను కోరారు. ఈ టోర్నమెంట్ నిర్వహణ కోసం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది క్రీడా మైదానంగా అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోనే మొదటిసారిగా ఈ తరహా జిల్లా స్థాయి లీగ్ టోర్నమెంట్‌ను నిర్వహించడం ద్వారా గ్రామీణ యువతలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని భవిష్యత్తు ఛాంపియన్లుగా తీర్చిదిద్దడమే ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యమని, గ్రామీణ ప్రతిభకు ఇది వేదిక కానుందని అన్నారు. పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు నగదు బహుమతులు, మెడల్స్ మరియు ట్రోఫీలను అందజేయడం







DISTRICT SPORTS AUTHORITY :: PARVATHIPURAM, MANYAM

MANYAM LEAGUES-2026

| Sl No | Date of Competition | Venue of Competition | Category | Event |
|---|---|---|---|---|
| 1 | 19th to21st Mar, 2026 | GTWAH School, RRB Puram | Men | Cricket |
| 2 | 23rd to 25th April, 2026 | Municipal Park, Behind RTC Complex, Parvathipuram | Men | Volleyball |
| 3 | 21st to 23rd May, 2026 | Govt. Jr. College, Parvathipuram | Men & Women | Kabaddi |
| 4 | 26th & 27th June, 2026 | Indoor Stadium, Salur | Men & Women | Badminton |
| 5 | 17th & 18th July, 2026 | Parvathipuram | Men & Women | Taekwondo |
| 6 | 20th & 21st Aug, 2026 | Municipal Park, Behind RTC Complex, Parvathipuram | Women | Volleyball |
| 7 | 18th & 19th Sept, 2026 | Govt High School, Veeraghattam | Men & Women | Ball badminton |
| 8 | 15th & 16th Oct, 2026 | KVK Stadium, Seethampet | Men & Women | Athletics |
| 9 | 20th & 21st Nov, 2026 | KVK Stadium, Seethampet | Men & Women | Archery |
| 10 | 18th & 19th Dec, 2026 | Parvathipuram | Men & Women | Kho-Kho |
| 11 | 22nd & 23rd Jan, 2027 | GTWAH School, RRB Puram | Men & Women | Football |
| 12 | 19th & 20th Feb, 2027 | Parvathipuram | Men & Women | Chess |

జరుగుతుందని అన్నారు. స్పోర్ట్స్ స్కూల్ మరియు మినీ స్టేడియం పునరుద్ధరణలో భాగంగా గతంలో 2002లో ఆర్.ఆర్.బి పురం వద్ద స్పోర్ట్స్ స్కూల్ మరియు మినీ స్టేడియం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నప్పటికీ, నిధుల సమీకరణలో జాప్యం వల్ల పనులు నిలిచాయని, కానీ క్రీడాకారుల సంక్షేమం కోసం జిల్లా యంత్రాంగం ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్యార్థులకు క్రమ పద్ధతిలో శిక్షణ ఇచ్చేందుకు ఇప్పటికే ఆర్చరీ, అథ్లెటిక్స్, హాకీ కోచ్‌లను కేటాయించడం జరిగిందని అన్నారు. అథ్లెటిక్స్ విభాగంలో రెగ్యులర్ కోచింగ్ ఇచ్చేందుకు అథ్లెటిక్ కోచ్ డి.రవిని నియమించడం జరిగిందని వివరించారు. స్టేడియం పనుల పూర్తి కోసం శాప్ అధికారులకు ప్రత్యేకంగా లేఖ రాసినట్లు కలెక్టర్ వివరించారు.?పార్వతీపురం మన్యం జిల్లాలో క్రీడాకారులను ప్రోత్సహించడానికి మరియు గ్రామీణ స్థాయిలోని ప్రతిభను వెలికితీయడానికి ఇది ఒక అద్భుతమైన కార్యక్రమం. ఏడాది పొడవునా ప్రతి నెలా ఒక ప్రత్యేక క్రీడ (మొత్తం 12 క్రీడలు) నిర్వహించబడుతుంది.వికేంద్రీకరణ: జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఈ పోటీలను నిర్వహించడం ద్వారా స్థానిక క్రీడాకారులకు పండగలాంటి వాతావరణం నెలకొంటుంది. ?ప్రతి లీగ్ ముగింపులో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన టాప్ 10 జట్లు లేదా టాప్ 10 క్రీడాకారులను ప్రత్యేకంగా సత్కరించి, వారికి బహుమతులు అందజేస్తారు. ?ఈ లీగ్ కేవలం పోటీలకే పరిమితం కాకుండా, క్రీడాకారుల కెరీర్‌కు పునాదిగా మారుతుంది: అత్యుత్తమ నైపుణ్యం కలిగిన క్రీడాకారులను అధికారులు గుర్తిస్తారు. ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ స్పోర్ట్స్ అకాడమీలకు, అలాగే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లకు సిఫార్సు చేస్తారు. ఏడాది పొడవునా పోటీలు ఉండటం వల్ల క్రీడాకారులు ఎప్పుడూ ఫిట్‌గా ఉంటారు.గ్రామీణ ప్రతిభకు వేదిక: మారుమూల ప్రాంతాల్లో ఉండే ప్రతిభావంతులు వెలుగులోకి రావడానికి ఇది గొప్ప అవకాశం. 'ఖేలో ఇండియా' వంటి పథకాల ద్వారా జాతీయ స్థాయికి ఎదిగే మార్గం సుగమం అవుతుంది.

# ఎండ తీవ్రత - వడగాలులపై అప్రమత్తంగా ఉండాలి.

--- జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి విజ్ఞప్తి

ప్రజాస్వామ్యం/విజయనగరం:

రాబోయే ఎండాకాలంలో ఎండ తీవ్రత మరియు వడగాలుల ప్రభావం పెరిగే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి సూచించారు.సాధారణంగా రెండు రోజులు 45శీజ ఉష్ణోగ్రత కొనసాగితే లేదా సాధారణ ఉష్ణోగ్రత కంటే 6.4శీజ అధికంగా ఉంటే హీట్‌వేవ్‌గా, 47శీజ పైగా ఉంటే తీవ్రమైన హీట్‌వేవ్‌గా పరిగణిస్తారని తెలిపారు. హీట్‌వేవ్ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఎవేర్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా రియల్ టైమ్ మానిటరింగ్ నిర్వహిస్తూ, ఆసుపత్రుల్లో హీట్ స్ట్రోక్ చికిత్స గదులు, ఓఆర్ఎస్, ఐవి ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.ప్రజలు పలుచటి కాటన్ దుస్తులు ధరించడం, తలపై టోపీ లేదా రుమాలు ధరించడం, తరచుగా మంచినీరు, మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవాలు తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండలో ఎక్కువసేపు పని చేయకూడదని తెలిపారు.వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడ ఉన్న చల్లటి ప్రదేశానికి తరలించి తడి గుడ్డతో శరీరాన్ని చల్లబరచాలని, అవసరమైతే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించాలని సూచించారు.జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపడుతున్నందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే అందరూ అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.



## పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: డీఈవో సి బ్రహ్మాజీ రావు



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 14:

జిల్లాలో నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి (ఐజుూ) శ్రీసి బ్రహ్మాజీరావు గారు తెలిపారు.జిల్లాలో మొత్తం 68 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలోని 222 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 10646 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేయడంతో పాటు, పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్ తదితర సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారపరీక్షలు మార్చి 16 నుండి ప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:45 గంటల వరకు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన విధంగా 68 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 68 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 612 మంది ఇన్విజిలేటర్లు నియమించబడినట్లు తెలిపారపరీక్షల నిర్వహణ పారదర్శకంగా జరగేందుకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు మరియు 5 సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయనున్నారని చెప్పారుఅలాగే పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయబడుతుందని, అనధికార వ్యక్తులు పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలకు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి దగ్గరలో ఉన్న జిరాక్స్ షాప్ లు తప్పనిసరిగా మూసివేయవలెను. అన్నీ పరోక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడమైనది. హాల్ టికెట్ చూపిస్తే పరీక్షా కేంద్రానికి ఖజూంతీఛి బస్ లో ఉచితముగా ప్రయాణానికి అనుమతిస్తారు.విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి ముందుగానే చేరుకోవాలని, అవసరమైన హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా విద్యాశాఖాధికారి సూచించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం

మండలంలోని లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు చిట్టి వలస గర్ల్స్ హై స్కూల్ నుండి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు కాబోతున్న106 మంది విద్యార్థిని, విద్యార్థులకు స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ చేతులమీదుగా శనివారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. విద్యార్థుల కు అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేలు, ఎరేజర్లు, షార్పనర్ లు పంచడం జరిగింది. అంతేకాకుండా పదోతరగతి పబ్లిక్ పరీక్షలో పాఠశాల నుండి అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థులకు రూ.5000/-, రూ.3000/- చొప్పున ప్రథమ, ద్వితీయ స్థానాలకు అందజేయడం జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక విద్యార్థి బాగా చదువుకొని మంచి శ్రేణి లో పాస్ అవ్వాలని విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమం లో లక్ష్మీపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దంతంశెట్టి సత్యారావు, గర్ల్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయిని శివ జ్యోతి, గ్రామనాయకులు గాడు తాతినాయుడు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించడం జరిగింది.

## క్వాంటం టెక్నాలజీకి ఆనాడే నాంది పలికిన ఆచార్య ఆర్.డి.రత్నా రాజు

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం

అమరావతిలో నేడు చేపడుతున్న క్వాంటం టెక్నాలజీకి ఆనాడే నాంది పలికారు కేథరిన్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఆచార్య ఆర్ డి రత్నా రాజు. ప్రముఖ భౌతికశాస్త్ర శాస్త్రవేత్త ఐన్స్టీన్ జన్మదిన సందర్భంగా విజయవాడలోని ఎన్టీఆర్ యూనివర్సిటీ సమీపంలో హోటల్ పార్క్ ఎన్ లో 'క్వాంటం ఫౌండేషన్స్ - ది పిల్లర్స్ ఆఫ్ క్వాంటం టు రియాలిటీ' అనే అంశాన్ని చర్చించడానికి ఆంధ్ర యూనివర్సిటీ భౌతిక శాస్త్ర విభాగంలో సేవ చేసిన /సేవ చేస్తున్న ఎంతోమంది ఆచార్యులు ఈ సందర్భంగా అక్కడకు హాజరయ్యారు. ప్రతిష్టాత్మకమైన జాతీయ మరియు అంతర్జాతీయ పరిశోధనా సంస్థల్లో సేవలందించిన ఆంధ్రా యూనివర్సిటీకి చెందిన ప్రముఖ పూర్వ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్వాంటం సమ్మిట్ కి కేథరిన్ విద్యాసంస్థల అధినేత ప్రొఫెసర్ ఆర్.డి.రత్న రాజు ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ పూర్వ విద్యార్థులు కలయిక ఆ సభకు ఎంతో సంతోషాన్ని తెచ్చిపెట్టింది. క్వాంటం థియరీ కోసం అనర్గళంగా




ఉపన్యసించి ఆనాటి రోజులు మరొకసారి గుర్తుకు తెచ్చుకున్నారు. ఆంధ్రా యూనివర్శిటీ ఫిజిక్స్ డిపార్ట్మెంట్, సైద్ధాంతిక భౌతికశాస్త్రం మరియు క్వాంటం మెకానిక్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్‌లో అభివృద్ధి చెందుతున్న రంగానికి సహకారం అందించిందని, తరువాతి తరం కంప్యూటింగ్ టెక్నాలజీల కోసం శాస్త్రీయ పునాదులను బలోపేతం చేశారని, నానో ఫిజిక్స్ స్పేస్ ఫిజిక్స్, స్పెక్ట్రోస్కోపీ మొదలైన వాటి గురించి మాట్లాడారు. అతి కష్టమైన క్వాంటం ఫిజిక్స్ లో పీహెచ్డీ చేసి జాతి గర్వించదగ్గ శాస్త్రవేత్తగా ఎదిగిన ఆచార్య రత్న రాజు ను పలువురు ప్రశంసల వర్షం కురిపించారు.

# రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం సిద్ధం

ప్రజాస్వామ్యం/పాచిపెంట/పార్వతీపురం, మార్చి 14 : జిల్లాలోని పలు ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిపై ఇటీవల ఒక దినపత్రికలో వచ్చిన కథనంపై జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం స్పందించింది. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో ఇప్పటికే పలు రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, మరికొన్నింటికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు.ప్రభుత్వం గ్రాంట్ కింద ఈ క్రింది రోడ్లకు నిధులు కేటాయించింది. వీటి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. పాచిపెంట - కుంతం రోడ్డు: 5 కిలోమీటర్ల మేర ఈ రోడ్డు మరమ్మతులకు రూ. 273.00 లక్షలు మంజూరయ్యాయి.పాచిపెంట (చీం 26) - కొత్తవలస రోడ్డు: విశ్వనాథపురం మీదుగా ఉన్న 8 కిలోమీటర్ల ఈ రహదారికి రూ. 443 లక్షలు కేటాయించారుమూతుమురు జంక్షన్ - కన్నయ్యవలస రోడ్డు : 5.7 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గానికి రూ. 313 లక్షలు మంజూరు చేయడం జరిగింది(ప్రతిపాదనల దశలో ఉన్న పనులనిధుల మంజూరు కోసం ఈ క్రింది రోడ్లకు సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపడం జరిగింది.వేటగానివలస జంక్షన్ - గొట్టూరు రోడ్డు : కొమ్మవలస మీదుగా ఉన్న 5.5 కి.మీ. రోడ్డు మరమ్మతుల కోసం రూ. 313 లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపార పెద్దవలస - బందవలస రోడ్డు : నిధులు మంజూరైన వెంటనే ఈ రోడ్ల మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి, ప్రజల రవాణా కష్టాలను తీరుస్తామని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SETPRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP)
Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022